నేడు నారావారిపల్లికి చంద్రబాబు, లోకేష్ రాక

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదివారం రాత్రి స్వగ్రామమైన నారావారిపల్లెకి రానున్నారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఇన్చార్జి ఎస్పీ మణికంఠ చందోలు, స్పెషల్ ఆఫీసర్ సుశీల దేవి, జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కుటుంబ సభ్యులు నారావారిపల్లెలో స్వగ్రామం నందు పండుగ జరుపుకునే నేపథ్యంలో తిరుపతి జిల్లా ఇన్చార్జి ఎస్పీ మణికంఠ చందోలు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు, జిల్లా అధికారులు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. డిఆర్ఓ పిడి బిఎస్ శోభన్ బాబు, ఏ ఎస్ పి రవి మనోహర్ ఆచారి, డీఎస్పీ బి ప్రసాద్, సీఐ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు.

టిటిడికి సామాన్యులంటే చిన్నచూపే..!

ప్రజాదృష్టి



ఓ వైపు తొక్కిసలాట ఘటన జనసేన కార్యకర్తల వల్ల జరిగిందని పత్రికలు కోడై కూస్తున్నాయి.. స్విమ్స్‌లో క్షతగాత్రులను 'క్షమించండి' అని మోకాళ్లపై కూర్చుని ప్రాధేయపడుతున్న పవన్‌కల్యాణ్ (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-తిరుపతి సిటి

టిటిడికి సామాన్యులంటే మొదటి నుంచి చిన్నచూపే. నిత్యం వివిఐపిల సేవలో తరించే అధికార యంత్రాంగం దేవస్థానానికి నిజమైన ఆదాయాన్ని తెచ్చిపెట్టే సామాన్య భక్తులపై దృష్టి సారించకపోవడం బాధాకరం. వైకుంఠ ద్వార దర్శన టోకన్ల విషయంలో ఇది కొట్టొచ్చినట్లు కనపడింది. రోజుకు లక్ష మందికిపైగా దర్శనం కల్పిస్తామని నిత్యం వల్లెవేసే టిటిడి అధికార యంత్రాంగం అతిముఖ్యమైన వైకుంఠ ఏకాదశి రోజు మాత్రం సామాన్యులకు కేవలం 40 వేల మందికి మాత్రమే దర్శనానికి టోకన్లు జారీ చేస్తామని ప్రకటించింది. అంటే మిగిలిన 60వేల మంది వివిఐపిలే అన్న మాట. క్రౌడ్ మేనేజ్మెంట్ విషయంలో టిటిడి ఉద్యోగులకు ఉన్న అనుభవం, దేశంలో మరే ఆధ్యాత్మిక సంస్థలకు లేదనేది సుస్పష్టం. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవటం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం తదితర కారణాలతో తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయారు. 40 మంది క్షతగాత్రులు అయ్యారనే వాస్తవాన్ని సాధారణ జనం, భక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. వైకుంఠ ఏకాదశి నాడు లక్షల సంఖ్యలో జనం తిరుమలకు వస్తారన్న అంచనాలు ఉన్నప్పటికీ దానికై చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టత లోపించడం వైఫల్యంగా కనిపిస్తోంది. సాధారణంగా వైకుంఠ ఏకాదశీ, ద్వాదశీ పర్వదినాల్లో విఐపి సిపార్సులను రద్దు చేసి, సర్వదర్శనం ద్వారా సామాన్యులను ఎక్కువ భాగం అనుమతిస్తారు. కొంత ఆన్‌లైన్, మరికొంత స్థానికుల పేరుతో టోకన్లు ఇవ్వడం పరిపాటే. కానీ ఈ ఏడాది టిటిడి అనాలోచిత నిర్ణయం కారణంగా సర్వదర్శనాన్ని రద్దు చేసి, కేవలం టోకెన్లు ఉన్న వారిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తామని, అది కూడా తిరుపతి కేంద్రంగా 8 కేంద్రాల ద్వారా దర్శన టిక్కెట్లు ఇస్తామని విస్తృత ప్రచారం చేసింది. కానీ దానికి తగ్గట్టు ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించింది. నడిరోడ్లలో, ఇరుకు సందుల్లో తూతూ మంత్రంగా క్యూలైన్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంది. వాస్తవానికి లక్షన్నర మంది భక్తులను తిరుమలలోనే క్రమపద్ధతిలో పంపడం టిటిడికి కొట్టిన పిండిలాంటిది. అయితే తిరుపతిలో కేంద్రాలపై ఆసక్తి చూపడం విడ్డూరం. పైగా పెద్దపెద్ద విశాలమైన మైదానాలు ఉండగా వాటిని కాదని, నిత్యం రద్దీ ట్రాఫిక్ ఉండే రోడ్లను బ్లాక్ చేసి క్యూలు కట్టడం శోచనీయం. పైగా క్యూల్లో ఉన్న వారికి ఆహారం లేదు, కనీసం తాగేందుకు మంచినీళ్లను ఏర్పాటు చేయడకపోవడం శోచనీయం. ఈ నేపథ్యంలో రోజంతా క్యూలో వేచి ఉండే భక్తులకు సహనం నశించిపోతుంది. పైగా నీరసించి పోతారు. అదే సమయంలో గేట్లు తీస్తే పరిస్థితి ఎలా ఉంటుందో చిన్నపిల్లవాడికి సైతం అర్థమవుతోంది. అలాంటిది నిత్యం భక్తుల క్యూలైన్లను పర్యవేక్షించి, సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని, తరచూ పలు పద్ధతులను మార్పు చేసే టిటిడి అధికారులకు ఈ మాత్రం కూడా తెలియదనడం అవివేకం. ఏకాదశీ, ద్వాదశీ రెండు రోజుల్లో వచ్చే విఐపిలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి, వారిని ఎలా ప్రసన్నం చేసుకోవలన్న తపన తప్ప సామాన్య భక్తులకు టోకన్ల జారీలో కనీస జాగ్రత్తలు నోచుకోకపోవడం బాధాకరం. అధికారుల అనాలోచిత నిర్ణయం కారణంగా ఆరుగురు సామాన్యులు బలయ్యారు. వారికి నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి టిటిడి చేతులు దులుపుకుంది. దీనంతటికి స్థానికంగా విధులు నిర్వహించే కిందస్థాయి ఉద్యోగులే కారణమని, వారిపై చర్యలు తీసుకుంది. ప్రభుత్వ పెద్దలకు అత్యంత నమ్మకస్తులైన అధికారులపై మాత్రం తమ ప్రేమను మరోసారి చూపించింది. ఎట్టకేలకు దీనిపై కేసులు నమోదయ్యాయి. కోర్టులు సైతం దీనిపై సీరియస్ కావడంతో పూర్తిస్థాయి విచారణ ఎలా జరుగుతుందో వేచి చూడాల్సిందే.

స్విమ్స్‌లో చికిత్స పొందిన క్షతగాత్రులకు చెక్కులు అందిస్తున్న టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

ఫిబ్రవరి 16న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా సదస్సు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మినిమం టైం స్కేలు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నంబర్ 2ను సవరించి అందరికీ ఎంటిఎస్ అమలు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి అందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. శనివారం తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో గండికోట నాగవెంకటేష్ అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి హాజరై మాట్లాడుతూ ఈ జీవో 2 వల్ల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మధ్య వేతనాల విషయంలో తీవ్ర అసమానతలు ఏర్పడతాయన్నారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను అనుసరించి, సమాన పనికి సమాన వేతనాన్ని కల్పించాలన్నారు. అనేక పోరాటాలతో ఉమ్మడి రాష్ట్రంలో సాధించుకున్న మినిమం టైంస్కేలుకు తిలోదకాలు ఇస్తూ గత ప్రభుత్వం జిఓ 7 ను విడుదల చేసిందని, దాన్ని మార్చాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు. అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అధికారంలోకి రాకముందు తమది భిన్నమైన ప్రభుత్వం అని చెబుతున్న తెలుగుదేశం, జనసేన, బిజేపి కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అన్యాయాన్నే కొనసాగిస్తూ మరలా ఈ జిఓ ను జారీ చేయడం అన్యాయం అన్నారు. ప్రస్తుతం నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, మినిమం టైంస్కేలు అమలు చేయకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.

ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర, ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్న బాబు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే. వేణుగోపాల్, జేఏసీ చైర్మన్ గండికోట నాగవెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 3 లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నష్టదాయకమైన జీవో నంబర్ 2ను సవరించి, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు,సంస్థలు, యూనివర్సిటీలు, కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యంతో నడుస్తున్న పథకాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అందరికీ మినిమం ఆఫ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చంగల్ రాయల్, నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర నాయకులు లోకేష్ బాబు, సమగ్ర శిక్ష యూనియన్ రాష్ట్ర నాయకులు ప్రదీప్ కుమార్, ఎస్ వి యూనివర్సిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ అధ్యక్షులు రాజేంద్ర, కార్యదర్శి మురగయ్య పాల్గొన్నారు.

టిటిడి ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాజేశ్వరిని ఆదుకోవాలి!

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

వైకుంఠ ఏకాదశి సందర్భంగా బుధవారం శ్రీనివాసంలో ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద డ్యూటీ లో వున్న టిటిడి ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగి రాజేశ్వరి భక్తుల తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం బర్డ్ హాస్పిటల్లో వైద్యం పొందుతున్నా టిటిడి యాజమాన్యం పట్టించుకోక పోవడం అన్యాయమని సీఐటీయూ నేత టి.సుబ్రమణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు .ఆమె బర్డ్ హాస్పిటల్లో ఔట్ సోర్సింగ్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేసేదని, వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు టిక్కెట్లు ఇవ్వడానికి శ్రీనివాసంలో డ్యూటీ వేశారని అన్నారు. బుధవారం రాత్రి భక్తుల తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిందని అన్నారు .వెంటనే ఆమెను బర్డ్ హాస్పిటల్లో చేర్చారు. వైద్యులు టెస్టు లు నిర్వహించడంతో ఎడమ చెయ్యి, ఎడమ కాలు ప్రాక్చర్ అవ్వడమే కాకుండా, మోకాలు కింద కండ చీలడంతో15 కుట్లు వేశారని తెలిపారు. గాయపడిన భక్తులను పట్టించకొన్నారు కానీ, టిటిడిలో పనిచేస్తున్న సిబ్బంది గాయపడితే పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా టిటిడి స్పందించి బర్డులో వైద్యం పొందుతున్న రాజేశ్వరిని పరామర్శించాలని, ఆమెకు మెరుగైన వైద్యం అందించి, సహాయ సహకారాలు అందించాలని టిటిడి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

'ఎస్పీ సుబ్బరాయుడు బదిలీపై పునరాలోచించాలి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్. సుబ్బరాయుడు తన స్వీయ నిర్ణయాలతో జిల్లావ్యాప్తంగా నేర నియంత్రణ, గంజాయి కట్టడికి శ్రీకారం చుట్టి పరిస్థితులను అదుపు చేశారని, ఎవరో చేసిన తప్పిదానికి ఎస్పి సుబ్బరాయుడును బదిలీ చేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి పున్న సమీక్షించాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కిరణ్ విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఎస్పీగా సుబ్బరాయుడు మంచి నిర్ణయాలు తీసుకున్నారని, కొత్త సంవత్సరం వేడుకల్లో యువతను అదుపు చేశారని, తిరుపతిలో కొన్ని ప్రాంతాల్లో భయానక వాతావరణాలను దూరం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడంతో ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నామని తెలియజేశారు. ఇటువంటి అధికారి తిరుపతిలో మరొక రెండు సంవత్సరాలు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై రాయల్స్ పీపుల్స్ ఫ్రంట్ నిర్వాహకులు రెడ్డి శేఖర్ రాయల్ కూడా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

తిరుపతి ఇన్‌ఛార్జ్ ఎస్పీగా వి.ఎన్. మణికంఠ చందోలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

చిత్తూరు జిల్లా ఎస్ పి వి.ఎన్. మణికంఠ చందోలు శనివారం ఉదయం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇన్చార్జి ఎస్పీగా బాధ్యతలు తీసుకున్నారు. తిరుపతి ఎస్పీగా పనిచేస్తున్న సుబ్బారాయుడును వైకుంఠ ఏకాదశి దర్శనం టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాట ఘటనకు బాధ్యుని చేస్తూ బదిలీ చేసే విషయం విదితమే. ఆయన స్థానంలో ఇన్చార్జి ఎస్పీగా చిత్తూరు ఎస్పీని నియమిస్తూ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

తిరుపతి శివారులో 'చిరుత' భయం

ఎస్వీ జూపార్కు వద్ద టిటిడి ఉద్యోగిపై దాడి
స్విమ్స్ క్వార్టర్స్‌లో కుక్కపిల్ల గల్లంతు
ఎస్వీయూలోనూ సంచరించిన ఆనవాళ్లు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి ఎస్వి జూ పార్క్ రోడ్డులో టిటిడి ఉద్యోగిని చిరుత గాయపరిచింది. రెండు రోజుల క్రితం స్విమ్స్ క్వార్టర్స్‌లో కుక్క పిల్లను నోట కరుచుకు పోయింది. అలాగే ఎస్వీయూ క్యాంపస్‌లోనూ చిరుత సంచార గుర్తులు ఉన్నాయని, విద్యార్థులు రాత్రిపూట ఒంటరిగానూ, జంటగానూ సంచరించరాదని ఫారెస్టు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తిరుపతి ఎస్వీ జూపార్కు రోడ్డులో టిటిడి ఉద్యోగి గాయపడిన ఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. ఈ ఘటనలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. కార్మికుల కథనం మేరకు ...తిరుమల అశ్విని హాస్పిటల్‌లో పనిచేస్తున్న డి. మునికుమార్ శనివారం మధ్యాహ్నం విధులు ముగించుకొని, ద్విచక్ర వాహనంలో అలిపిరి చెర్లోపల్లి బైపాస్ రోడ్ లో వెళ్తున్నాడు. తిరుపతి జూపార్క్ లోని సైన్స్ సెంటర్ సమీపంలో బైక్ పై వెళుతున్న ముని కుమార్ పై చిరుత దాడి చేసింది. సమీపంలోని వ్యక్తులు గట్టిగా కేకలు వేయడంతో చిరుత పారిపోయింది. గాయపడిన మునికుమార్‌ను స్థానికులు స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. రెండు రోజుల క్రితం, తిరుపతి తొక్కిసలాటలో గాయపడిన బాధితులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, అనేకమంది మంత్రులు ప్రజాప్రతినిధులు పరామర్శించిన రోజు ఉదయం ఆ ప్రాంతానికి కేవలం 100 మీటర్ల దూరంలోని శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల సమీపంలోని క్వార్టర్స్‌లో నివసిస్తున్న సిబ్బంది ఇంటి ముందు ఉన్న కుక్కపిల్లను చిరుత దాడి చేసి నోట కరుచుకుని వెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ రెండు ఘటనలతో స్విమ్స్, వేదిక్ యూనివర్సిటీ, అలిపిరి ప్రాంతంలోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి, చిరుతను బంధించి స్థానికులకు భద్రత కల్పించాలని కోరుతున్నారు.

స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న టిటిడి ఉద్యోగి

త్వరలో చిరుత పులికి ట్రాప్ ఏర్పాటు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వరా విశ్వవిద్యాలయంలో జనవరి మూడో తారీకు రాత్రి 9 గంటలకు నిఘా కెమెరాలలో చిరుత జాడలు కనిపించడం, మరలా శనివారం చిరుతను చూసి రీజనల్ సైన్స్ సెంటర్ వద్ద ఒక వాహనదారుడు ప్రమాదానికి గురి కావడం జరిగింది. వర్సిటీలోని హెచ్ బ్లాక్ ఐ బ్లాక్ దూరవిద్య కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే విద్యార్థులకు, పరిశోధకులకు కొంతమందికి చిరుతపులి సాయంత్రం 6 గంటల నుంచి ఎనిమిది గంటల ప్రాంతంలో గత నాలుగు రోజులుగా సంచరిస్తూ కనిపించినట్లు విద్యార్థులు తెలిపారు. దీనిపై పరిశోధకులు విద్యార్థులు వర్సిటీ ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఇప్పటికే ఎస్వీయూ ఉన్నతాధికారులు వర్సిటీలలో చిరుత పులి సంచారంపై ప్రమాద హెచ్చరిక బోర్డులను నెలకొల్పాలని వర్సిటీ ఇంజనీర్ తాండవకష్ణకు ఆదేశించారు. వర్సిటీలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉద్యోగులు రాత్రి 7 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు సంచరించవద్దని వర్సిటీ ఉన్నతాధికారులు సూచించారు. చిరుత ఉనికి ఎదురైతే ఫారెస్ట్ అధికారులైన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్ బి ఓ) – 9440090809, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్(ఎఫ్ ఎస్ ఓ) – 9492549171 ల ఫోన్ నెంబర్లుకూ సమాచారం ఇవ్వాలని కోరారు. త్వరలోనే చిరుతను పట్టుకునేందుకు ట్రాప్ ఏర్పాటు చేయనున్నారు.

దీక్షా శిబిరం వద్ద ఆరు అడుగుల జెర్రిపోతు

శ్రీవారి మెట్టు నిరసన దీక్షా శిబిరంలో 'జెర్రిపోతు'

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనా భవనం ఎదుట నిరసన దీక్ష చేస్తున్న శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల శిబిరంలో శనివారం నాటి సాయంత్రం ఆరడుగుల జెర్రిపోతు పాము కనిపించడంతో అలజడి ఏర్పడింది.145 రోజులుగా తమ సమస్యల పరిష్కారం కొరకు శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులు ఆందోళన చేస్తున్న విషయం విదితమే. సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్ష శిబిరం స్థానిక కపిల తీర్థం రోడ్డులోని టీటీడీ పరిపాలనా భవనం వద్ద చిరు వ్యాపారులు నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగను దష్టిలో పెట్టుకొని శిబిరాన్ని పరిశుభ్రం చేసుకునేందుకు శిబిరం పైనున్న పట్టలను కదిలిస్తుండగా, హఠాత్తుగా ఆరడుగుల పొడవైన పాము ప్రత్యక్షం కావడంతో దీక్షా శిబిరంలోని వ్యాపారులు ఆందోళన చెందారు. వెంటనే టిటిడిలో పాములు పట్టే భాస్కర్ నాయుడుకు యూనియన్ నాయకుడు యుగంధర్ తెలియపరచడంతో అక్కడికి చేరుకున్న భాస్కర్ నాయుడు చాకచక్యంగా ఆ పామును పట్టుకున్నారు. శిబిరం పైకప్పులో ఎంతకాలంగా ఈ పాము ఉందోనన్న ఆందోళన ను వ్యాపారులు వ్యక్తపరిచారు. ఎండా, వాన, పగలు, రేయి తేడా లేకుండా నాలుగు నెలల నుంచి నిరసన దీక్షలు చేపడుతున్నా సమస్యను టీటీడీ యాజమాన్యం పరిష్కరించకపోవడం సమంజసం కాదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, యూనియన్ గౌరవాధ్యక్షులు కందారపు మురళి ఓ ప్రకటనలో అన్నారు. దీర్ఘకాలంగా శిబిరం నడుపుతుండటం మూలంగా పాములు సైతం శిబిరంలోకి వస్తున్నాయని, పేదల ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితి వచ్చిందని ,పేదలకు ఏ రకమైన ప్రమాదం జరగకముందే టీటీడీ యాజమాన్యం మేల్కొని న్యాయం చేయాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

జూనియర్ మిస్టర్ ఇండియా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

గోల్డెన్ ఇండియా బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జూనియర్ మిస్టర్ ఇండియా పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్, మెన్ ఫిజిక్ ,విమెన్ ఫిజిక్, మాస్టర్స్ బాడీ బిల్డింగ్ కేటగిరీల ఈ పోటీలకు యావత్ భారతదేశం నుండి అన్ని రాష్ట్రాల పోటీదారులు వందల సంఖ్యలో పాల్గొనున్నారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి వి.జీ.బాబు, చైర్మన్ మోహన్ సింగ్ రాథోడ్, సంతోష్ సింగ్ చోప్రా, ధూపేంద్ర సింగ్ సొలంకి పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే జరిమాన : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నగరంలో ఎవరైనా రోడ్లపైన, మురుగు కాలువల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెల్త్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం తెల్లవారుజాము నుండి నగరంలోని చిన్న బజారు వీధి, ఆకుతోట వీధి, నాదముని వీధి, కొత్త వీధి, కోటకొమ్మల వీధి, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. చెత్త తీసుకెళ్లే వాహనం ఎన్ని గంటలకు వస్తుంది? మురుగు కాలువల్లో చెత్త తొలగిస్తున్నారా? నీరు ఏ సమయంలో సరఫరా చేస్తున్నారు? నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నారా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చిన్న బజారు వీధిలో దుకాణాల ముందు చెత్త వేసి ఉండడం చూసి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్తచూసి కమిషనర్ సీరియస్

ట్రిపుల్ ఐటిలో శ్రీసిటీ స్నాతకోత్సవం

298 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

ఐఐటీ–శ్రీసిటీ 2024 స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 298 మంది విద్యార్థులకు ఐఐటీ–శ్రీసిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.వి.కార్తికేయన్ పట్టాలను ప్రదానం చేశారు. ఐఐటీ–శ్రీసిటీ ఛైర్‌పర్సన్, జోహో కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ శ్రీధర్ వెంబు వర్చువల్‌గా సమావేశానికి అధ్యక్షత వహించగా, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ముఖ్య అతిథిగా ఆన్లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ ఛైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, క్యాటర్‌పిల్లర్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ భువన్ ఆనందకష్ణన్, ఎ .డబ్లయు. ఎస్. ఇండియా చీఫ్ టెక్నాలజిస్ట్ శాలినీ కపూర్ తదితర సెనేటర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ కార్తికేయన్ 2023–24 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను సమర్పించారు. విద్యా, పరిశోధన, క్రీడా రంగాలలో తమ సంస్థ సాధించిన విజయాలను వివరించారు. హాకథాన్, వర్క్‌షాప్‌లు, వింటర్ స్కూల్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలు అందించడాన్ని ప్రస్తావించారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంలో ప్రావీణ్యాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని, క్యాంపస్ విద్యా సంబంధిత మౌలిక వసతుల అభివద్ధి, విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తోందని తెలిపారు.డాక్టర్ శ్రీధర్ వెంబు పట్టభద్రుల విజయాలను అభినందిస్తూ, విజ్ఞాన సముపార్జన దశ నుంచి సమాజానికి, దేశానికి సేవచేసే స్థితికి ఎదగాలని సూచించారు. ఈ పోటీ సమాజంలో తమ వత్తి నైపుణ్యాన్ని వద్ధి పరచుకుంటూ, పట్టభద్రులు 'వికసిత్ భారత్‌ఏ2047' లక్ష్యాల దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని ప్రేరేపించారు. డాక్టర్ ఎస్. సోమనాథ్ తన ప్రసంగంలో మనిషి విజయం సాధించాలంటే ఆసక్తి, నిబద్ధత, ప్రావీణ్యం, సంకల్పం, ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం వంటి ఆరు ముఖ్య లక్షణాలు అవసరమని వివరించారు: వినయం, నిజాయితీ, సమగ్రత ఇత్యాదులు, వత్తిపరంగా వ్యక్తిగత జీవితంలో ఎంతో అవసరమని గుర్తు చేశారు. ఐఐటీ– శ్రీసిటీ ఇస్రో మధ్య భవిష్యత్ సహకారాలు ఉండగలవన్న ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఒక ఉమ్మడి పరిశోధన విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. సమాజ వికాసానికి పట్టభద్రులు వత్తిపరంగా, తమవంతు కషి చేయాలని ఉద్బోధించారు. ఈ స్నాతకోత్సవంలో ఐదుగురికి పీహెచ్.డి, ఇద్దరికి ఎం.ఎస్., ఇద్దరికి ఎం.టెక్., 289 మందికి బీటెక్ పట్టాలను ప్రదానం చేశారు.బీటెక్ విభాగంలో మొదపా మోహన్ సాయికష్ణ (కంప్యూటర్ సైన్స్), దాచర్ల శ్రీజ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్) బంగారు పతకాలను అందుకున్నారు.

దేశంలో తొలిసారిగా రోబోటిక్ కార్డియాక్ టెలి సర్జరీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

దేశంలో తొలిసారిగా స్వదేశీ సర్జికల్ రోబోటిక్ టెక్నాలజీ డెవలపర్ ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ మొదటి రోబోటిక్ కార్డియాక్ టెలిసర్జరీలను విజయవంతంగా నిర్వహించింది. గురుగ్రామ్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయాన్ని రాజస్థాన్లోని జైపూర్‌లోని మణిపాల్ ఆసుపత్రితో 286 కిలోమీటర్ల దూరం అనుసంధానం చేసి, ఈ విజయాన్ని సాధించినట్లు ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ ఇంక్ వ్యవస్థాపకుడు, చైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ శనివారం పేర్కొన్నారు. మానవాళికి ప్రయోజనం చేకూర్చేలా శస్త్రచికిత్స సామర్థ్యాలను అభివద్ధి చేసినందుకు తాము చాలా ఉత్సుకతతో ఉన్నామన్నారు. టెలీసర్జరీ ప్రపంచస్థాయి శస్త్రచికిత్స నైపుణ్యాన్ని నేరుగా నిరుపేద ప్రాంతాలకు తీసుకువస్తుంది. చికిత్సల కోసం రోగులు ఎక్కువ దూరం వెళ్లాల్సిన అవసరాన్ని తప్పిస్తుంది. ఇది కుటుంబాలపై ఆర్థిక భారాలను తగ్గిస్తుంది. ఎస్ఎస్ఐ మంత్రతో టెలిసర్జరీకి ఇటీవల సీడీఎస్‌సీఓ ఆమోదం తెలపడంతో, రోబోటిక్ శస్త్రచికిత్సను అందరికీ అందించాలనే లక్ష్యాన్ని తాము సాధించామన్నారు. అధునాతన శస్త్రచికిత్సలను చౌకగా, అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యం అన్నారు. టెలిసర్జరీ ఇప్పుడు నైపుణ్యం కలిగిన శస్త్రచికిత్సలను మన దేశంలోని ప్రతి మూలకు విస్తరించడానికి వీలు కల్పిస్తుంది. వైద్యచికిత్సల విధానాన్ని మౌలికంగా మారుస్తుంది" అని చెప్పారు.

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. తొట్టంబేడు మండలం చిన్నసింగమాలలో శనివారం మినీ గోకులం ప్రారంభించారు. ఏపీలో వ్యవసాయం తరువాత పాడి పరిశ్రమ బాగా అభివద్ధి చెందిందన్నారు. ఈ పరిశ్రమను మరింత అభివద్ధి చేయాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం మినీ గోకులాలు నిర్మించి ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పాడి రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళినాయుడు, పాల సరఫరా సంఘం మాజీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, పేరం ధనుంజయనాయుడు, ఎంపీడీవో సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రేక్ ఫెయిలై నీటికుంటలోకి ఆర్టీసీ బస్సు

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి–శ్రీకాళహస్తి

బ్రేక్ ఫెయిల్ అయిన ఆర్టీసీ బస్సు అదుపు తప్పి నీటి కుంటలోకి దూసుకెళ్ళింది. అయితే అదష్టవశాత్తు ప్రయాణికులందరూ ప్రాణాలతో బయట పడ్డారు. ఈ సంఘటన తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి యానాది కాలనీ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి పోతే...శ్రీకాళహస్తి పట్టణం నుంచి బోనుపల్లి గ్రామానికి 30 మంది ప్రయాణికులతో పల్లెవెలుగు బస్సు సాయంత్రం 5:30 గంటలకు బయలు దేరింది. మరో 2 కిలోమీటర్ల దాటితే గమ్యం చేరుతామనగా బోనుపల్లి యానాది కాలనీ మలుపు వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో బస్సు అదుపు తప్పింది. ఈ క్రమంలో కుడివైపునున్న విద్యుత్ స్థంభాన్ని ఢీ కొట్టడంతో పాటు నీటి కుంటలోకి దూసుకెళ్ళింది. బస్సు విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టే సమయంలో పెద్ద ఎత్తున శబ్దం రావడంతో సమీపంలో క్రికెట్ ఆడుతున్న యువకులు ఘటనా స్థలం వద్దకు చేరి సహాయక చర్యలు చేపట్టారు. నీటి కుంటలో బస్సు బోల్తా పడి ఉంటే పెద్ద నష్టమే వాటిల్లేది. సంక్రాంతి పండుగకు శ్రీకాళహస్తి పట్టణానికి వెళ్లి నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకోవడం విచారకరం. అయితే ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో బోనుపల్లి గ్రామం ఊపిరి పీల్చుకుంది.

పంటకాల్వలోకి పల్లెవెలుగు దూసుకెళ్లడంతో భయభ్రాంతులకు గురైన బోనుపల్లి గ్రామస్తులు

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం ఎగువ గూళూరు దళిత వాడలో రూ.14.40 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డును, రూ.2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్‌ను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి శరవేగంగా సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, తడుకు సర్పంచ్ బొబ్బిలి వెంకటేష్ యాదవ్, రూరల్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలాజీ, మాజీ ఎంపిటిసి ఆది మండడి, కరుణ యాదవ్, టిడిపి నాయకులు మోహన్ రాజు పాల్గొన్నారు.

గోకులం షెడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను కూరపర్తి వారిపల్లి, బోడెవాండ్లపల్లి పంచాయతీలలో శనివారం ఏపీఓ మహేశ్వర్, సర్పంచ్ ఎంపిటిసిలు శిలాఫలకాన్ని ఆవిష్కరించి ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసే విధంగా అర్హులైన పాడి రైతులకు సబ్సిడీ కింద గోకులం షెడ్లు నిర్మాణం చేపడుతున్నట్టు రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ అన్నాసముద్రం మధు తెలిపారు. ఉపాధి హామీ సబ్సిడీతో మండలానికి వచ్చిన 152 గోకులం షెడ్లకు 3 కోట్లకు పైగా మంజూరైందని తెలిపారు. ఇప్పటి వరకు 92 గోకులం షెడ్లు నిర్మాణం పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఎంపిటిసి ఈశ్వరమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమను పాడి రైతులను ఆర్థికంగా మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ,సెక్రటరీ జమీర్, టిపి రాధాసులోచన, ఫీల్డ్ అసిస్టెంట్ మురళి, పులిచెర్ల మహేష్, రెడ్డి బాబు, వాసు, కుమార్ పాల్గొన్నారు.

దొరవారిసత్రం : ఉపాధి హామీ ద్వారా పశు సంవర్ధక శాఖ సౌజన్యంతో పశు సంపద ఉన్న ప్రతి యజమాని మినీ గోకులం షెడ్ నిర్మించుకునే అవకాశం వుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ఆమె దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు గ్రామంలోని బందిలి కస్తూరమ్మ నిర్మించుకున్న మినీ గోకులంను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోశాలలే కాకుండా, రైతులకు ఉన్న మేకలు, గొర్రెలు సంపద సంరక్షణ కోసం కూడా షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తారన్నారు. మండల పరిధిలో 12 గోశాలలు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవర్ధన్, ఉపాధి పథకం ఏపీవో భాస్కర్, మండల పార్టీ కన్వీనర్ శ్రీనివాసులునాయుడు, పార్థసారథి, మాజీ జెడ్‌పిటిసి శ్రీహరి రెడ్డి, ఇట్లగుంట రత్నయ్య, మాజీ ఎంపిటిసి ఉదయ్ కుమార్, కిషోర్ నాయుడు, రవీంద్ర నాయుడు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సిఆర్ రాజన్‌కు పలువురి శుభాకాంక్షలు

సిఆర్ రాజన్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: వన్నెకుల క్షత్రియ రాష్ట్ర చైర్మన్, చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్‌కు పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసి మాజీ ఛైర్మన్, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి ఇలంగోవన్ రెడ్డి, సిఆర్ రాజన్‌కు శనివారం శుభాకాంక్షలు తెలిపారు.ఆయన భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

కాజ్‌వే సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు. వడమాల పేట మండల కేంద్ర సమీపంలో తిరుపతి –చెన్నై చీమల వారి వంక కాజ్ వే దెబ్బతింది. దీంతో రాకపోకలు బైపాస్ రోడ్డుకు మళ్లించారు. వాహన దారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంక్రాంతిని దృష్టిలో వుంచుకుని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చొరవతో ఆర్అండ్‌బి అధికారులు ఆదేశాలతో చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి ధనంజయులు నాయుడు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. శనివారం సాయంత్రం నుంచి వాహనల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పాదచారులు, వాహనదారులు కోరుతున్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవుదాం: జనసేన

ప్రజాశక్తి- రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిలో జనసేన నాయకులు ప్రతి ఒక్కరూ భాగస్వాములవుదామని జనసేన నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం చంద్రగిరి ఆర్అండ్‌బి అతిథి భవనంలో నియోజకవర్గ జనసేన నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) తో చర్చించి... అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెడదామన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలలో అభివృద్ధితోపాటు జనసేన పార్టీ గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధికి కూడా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రధానమైన సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే పులివర్తి నాని ద్వారా డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శులు బీగాల అరుణ,నజీర్, ఈశ్వర్ రాయల్, తపసి మురళి రెడ్డి, జి గోపి రాయల్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధిగా పసుపులేటి సురేష్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి నియోజకవర్గం 32 వ డివిజన్‌కు చెందిన పసుపులేటి సురేష్ ను జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్టు వైసిపి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా పసుపులేటి సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డికి, తిరుపతి నియోజకవర్గ సమన్వయ కర్త భూమన అభినయ్ రెడ్డికి కతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

హిందూ శ్మశాన వాటికలో శ్రమదానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న హిందూ శ్మశాన వాటికలో శనివారం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక యువత శ్రమదానం చేశారు. సంక్రాంతి పర్వదినాన పెద్దలకు పూజలు నిర్వహించాల్సి ఉండడంతో నది ఒడ్డున పెరిగిపోయిన ముళ్ల పొదలను, వ్యర్థాలు తొలగించారు. అంజూరు ప్రయత్నంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

యూజీసీ మార్గదర్శకాలపై హర్షం

ప్రజాశక్తి - క్యాంపస్: యూజీసీ మార్గదర్శకాలపై విశ్వవిద్యాలయం అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. తిరుపతి పర్యటనకు విచ్చేసిన ఎబిఆర్ఎస్ఎం జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంత లక్ష్మన్‌ను జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా అధ్యాపకులు కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల యూజీసీ విడుదల చేసిన మార్గదర్శాలపై పలు అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెక్నికల్ సెక్రటరీ ఎస్వియు అధ్యాపకుడు ఎన్ బాలసుబ్రహ్మణ్యం, పాండిచ్చేరి వర్సిటీ అధ్యాపకుడు శ్రీచరణ్, ఎన్ఎస్‌యు బుల్లిదాస్, బాలాజీ, చందులాల్, జేబీ చక్రవర్తి పాల్గొన్నారు.

మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట

నిలదీసిన నాయకులు, ప్రజలు

మట్టి అక్రమ రవాణాను అడ్డుకుంటున్న నాయకులు, ప్రజలు

ప్రజాశక్తి -సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు మండలం చెన్నేరి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ టిప్పర్లను స్థానికులు అడ్డుకున్నారు. చెన్నేరి దళితుల గిరిజనులకు కేటాయించిన స్థలాల్లో పక్క గృహ నిర్మాణాలు చేపట్టిన కాలనీకి సమీపంలో గ్రావెల్ తవ్వకాలు సాగుతున్నాయని సమాచారం గ్రామస్తులకు అందింది. ఆ మేరకు శనివారం ఉదయం టిడిపి జిల్లా, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ సుందర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో లోక రెడ్డి, బాలయ్య, న్యాయవాది లోకేష్, తదితరులు గ్రామస్తులతో కలిసి సంఘటనా స్థలం చేరుకుని గ్రావెల్ అక్రమ తవ్వకాలను నిలిపివేయడంతో పాటు అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ టిప్పర్లను అడ్డుకున్నారు. మేత బీడులో జిల్లా భూగర్భ శాఖ వారిచే అప్పటి ప్రభుత్వం ఇచ్చిన అధికారిక పత్రంలోని నియమాలను తుంగలో తొక్కి మేత బీడులో సుమారు 15 ఎకరాల వరకు మట్టిని తవ్వి తమిళనాడుకు అమ్మివేశారని , సర్వే నెంబర్ 82, 83 మాత్రమే తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తికి ఎర్రమట్టి తవ్వకానికి అనుమతులు ఇచ్చినా 84 , 85 సర్వే నెంబర్లలో కూడా భూమిని తవ్వేశారని ఈ భూములు షెడ్యూల్ కులాలు, గిరిజనులకు ప్రభుత్వం పంచిపెట్టిన భూములని స్థానికులు పేర్కొన్నారు. మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ సుందర్ రామిరెడ్డి మాట్లాడుతూ ఈ ఎర్రమట్టి క్వారీ విషయమై ఇదివరకే హైకోర్టు లో కేసు కొనసాగుతోందని, అయితే క్వారీ వారి ప్రభావితంతో కేసు వెనక్కి తీసుకున్నామని తెలిపారు. తవ్వకానికి అనుమతించిన లోతు రెండు మీటర్లు అయితే మూడు మీటర్లతో తవ్వారని చెప్పుకొచ్చారు. చెన్నేరికి చెందిన న్యాయవాది లోకేష్ మాట్లాడుతూ అసలు ఈ తవ్వకాలే చట్ట విరుద్ధమని ప్రభుత్వ భూమిలో తవ్వకాలకు అనుమతి లేదని మైనింగ్ అధికారుల అండదండలతోనే ఈ అక్రమ తవ్వకం నడుస్తుందని ఈ తవ్వకాలను వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. ఈ విషయమై స్థానిక తహశీల్దారు టీవీ సుబ్రహ్మణ్యం వారిని వివరణ కోరగా స్థానికుల ఫిర్యాదు మేరకు వెంటనే సంఘటన స్థలానికి తమ సిబ్బందిని పంపి క్వారీకి వెళ్లే మార్గానికి మట్టి అడ్డుగా పోసి రవాణాను నిలిపివేసినట్లు తెలిపారు. చెన్నేరి గ్రామంలో ఈ మట్టి రవాణాకు ఏమాత్రం చట్ట పరమైన అనుమతులు ఉన్నాయో భూ గనుల శాఖ అధికారుల నుండి స్పష్టత రావాల్సి ఉంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం ప్రారంభం

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి): నారావారిపల్లిలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, స్థానిక ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) శనివారం ప్రారంభించారు. ముఖ్య అతిథిలుగా హాజరైన నారా భువనేశ్వరి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మోడల్ ఫైలెట్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ సుశీల దేవిలకు బ్యాంకర్స్ ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి మండలం, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వగ్రామమైన నారావారిపల్లి పరిసర గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి మోడల్ ఫైలట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే స్థానిక గ్రామాల ప్రజలకు ఆర్థిక లావాదేవీలు నిర్వహించేందుకు యూనియన్ బ్యాంక్ అధికారులు నారా వారిపల్లెలో ఏటీఎంను ఏర్పాటు చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంను నారా భువనేశ్వరి, ఎమ్మెల్యే పులివర్తి నానిలు ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం వేదపండితులు నారా భువనేశ్వరి, ఎమ్మెల్యే పులివర్తి నానిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎటిఎంను ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

రాష్ట్ర టెన్నికాయిట్ పోటీలకు గూడూరు క్రీడాకారులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ క్రీడాకారులు శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బండి శ్యామసుందర రావు, మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ పోటీలకు ఎంపికై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పైడి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పి భాస్కర్ పాల్గొన్నారు.

శ్రీకాకుళంకు పయనమైన క్రీడాకారులు

కోడి పందేలపై నిఘా: ఎస్ఐ

ప్రజాశక్తి - కెవిబిపురం: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, పేకాట, ఇతర జూదాలు ఆడే వారిపై ప్రత్యేకంగా నిఘా వహించామని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరేష్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో సంతోషంతో చేసుకునే సంక్రాంతిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరుతున్నామన్నారు. జూదరులు, వ్యసనపరులు సంతోషకరమైన సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు, జూదాలు ఆడి కుటుంబాలలో బాధ నింపొద్దని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి సెలవుల్లో సరదా, ఆహ్లాదం కోసం చెరువులు, వాగులు, వంకలు, బావుల్లోకి ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టాలని తెలిపారు.

బుచ్చినాయుడు కండ్రిగ: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలపై గట్టి నిఘా పెట్టామని సిఐ తిమ్మయ్య పేర్కొన్నారు. బుచ్చినాయుడు కండ్రిక సబ్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో వరదయ్యపాలెం, సత్యవేడు, బుచ్చినాయుడు కండ్రిగలలో కోడిపందేలు, పేకాట, ఇతర జూదాలు ఆడే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని, ఎక్కడైనా కోడి పందేలు, జూదాలు ఆడుతున్నట్లు తెలిస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు, పిల్లలకు యువతకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ సంక్రాంతి సెలవుల్లో సరదాల కోసం, ఆహ్లాదం కోసం చెరువులు నిండిన వాగులు, వంకల్లో ముఖ్యంగా బావుల్లోకి ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా వుంచాలని సూచించారు. ముఖ్యంగా బుచ్చినాయుడు కండ్రిగ , వరదయ్యపాలెం, శ్రీ సిటీ, సత్యవేడు మండలాలలో ఈ కోడి పందేలు అధికంగా ఉన్నట్లు సమాచారం అందిందని మండలాలలో జూదరులు ఎక్కువగా వున్నాయని సమాచారం అందితే తమకు తెలిపాలని ఎస్ఐ తెలిపారు.

నెల్లటూరులో పురావస్తు సంపద గుర్తింపు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఈ నెల 4, 5 తేదీలలో గూడూరులోని ఎస్ కె ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో 47వ వార్షిక ఆంధ్రప్రదేశ్ చరిత్ర సమావేశాలకు భారతదేశం నలుమూలల నుంచి చరిత్ర, పురావస్తు పరిశోధకులు హాజరయ్యారు. వీరిలో కొందరు పురావస్తు పరిశోధకులు డాక్టర్ నెలవాయి వినోద్, గెస్ట్ లెక్చరర్ హిస్టరీ, ఎస్జిఎస్ ఆర్ట్స్ కాలేజ్, టిటిడి, తిరుపతి ఆధ్వర్యంలో గూడూరుకు పశ్చిమాన ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పురాతన కోటదిబ్బ నెల్లటూరు క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు. కోట ప్రాంతంలోని ఉపరితల భాగంలో పూసలు, చేతి గాజు ముక్క, ఎరుపు రంగు కుండ పెంకులు, నలుపు రంగు కుండ పెంకులు, ఎరుపు , నలుపు రంగు కుండ పెంకులు, ఇటుక, గ్రూవుడ్ టైల్స్, టెర్ర కోట పైపు ముక్క, క్రుసిబిల్, జార్ లెగ్స్, జంతువుల ఎముకలు మొదలైన వస్తువులను గుర్తించారు. ఈ వస్తువులు శాతవాహన కాలానికి చెందినవై ఉండవచ్చునని, కుండ పెంకులు, గ్రూవుడ్ టైల్స్, సమీపంలోని గొట్టిప్రోలు ప్రాంతంతో పోలి ఉన్నాయి. ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్ పురావస్తు విభాగం రక్షిత కట్టడాల జాబితాలో వుంది.

నెల్లటూరులో పురావస్తు సంపదను గుర్తించిన పరిశోధక విద్యార్థులు

ఇచ్చట లభ్యమైన పూసలు, చేతి గాజు ముక్కను పురావస్తు మ్యూజియమ్స్ విభాగం, విజయవాడ వారికి అప్పగించారు. చరిత్ర అపారమైన విలువ, మన సంస్కృతిక వార సత్వాన్ని పరిరక్షించడానికి, తిరుపతి, నెల్లూరు జిల్లాల చరిత్రను మరింత లోతుగా తెలుసు కునేం దుకు ఈ ప్రాంతం లో తవ్వ కాలు నిర్వహించాలని పురావ స్తు, మ్యూజి యమ్స్ విభాగం, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ శివకుమార్ కి పురావ స్తు పరిశోధకులు విన్నవించారు. ఇందులో పాల్గొన్న వారిని ఎస్జిఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సత్యనారాయణ, చరిత్ర విభాగ అధ్యక్షులు భాస్కరన్ అభినందించారు. ఈ పర్యటనలో ఎస్జిఎస్ కళాశాల చరిత్ర విద్యార్థులు పాల్గొన్నారు.

101ఎకరాలకు మోక్షం

ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు : టిడిపి మండల అధ్యక్షులు బెల్లంకొండ మురళి చొరవతో స్థానిక తిప్పిరెడ్డిగారిపల్లి గ్రామ లెక్కల దాఖలా సర్వే నెంబరు 780లో ఉన్న 101ఎకరాల 27 సెంట్లు ప్రభుత్వ భూమికి మోక్షం అభించింది. దీంతో రెవెన్యూ అధికారులు ఊపిరి పీల్చుకుని బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బెల్లంకొండ మురళీ మాట్లాడుతూ ప్రస్తుతం భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో అక్రమార్కులు కళ్ల ప్రభుత్వ కొండలు, గుట్టల భూములపై పడ్డాయి. భారీ యంత్రాలతో చదును చేసి కబ్జా చేస్తున్నారు. గతవారం పార్టీ నేతలతో కలిసి కబ్జాకు గురైన ప్రాంతంలోని మమారు 101 ఎకరాల భూమిని పరిశీలించి ఎమ్మెల్యే పులివర్తి నాని, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్లే ఆదేశించారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు 101 ఎకరాల 27 సెంట్లు ప్రభుత్వ భూమిని సర్వేచేసి గుర్తించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బెల్లంకొండ మురళిని గ్రామస్థులు అభినందించారు.

ఆంధ్రుల హక్కు 'విశాఖ ఉక్కు'ను కాపాడాలి: చింతా మోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

విశాఖపట్నం అద్భుత నగరంగా రూపుదిద్దుకోవడానికి కారణం విశాఖ ఉక్కు కర్మాగారం అని, అలాంటి ఉక్కు ఫ్యాక్టరీని అమ్మేయాలని చూస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉక్కు ఫ్యాక్టరీని కాపాడాలని ఎందుకు ప్రశ్నించ లేక పోతున్నారని కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ ప్రశ్నించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు సీఎం చంద్రబాబు చేసిన ప్రసంగం రాష్ట్ర ప్రజలను నిరాశపరచిందని, ఎంతోమంది ప్రాణ త్యాగాలు, భూమిని స్వచ్ఛందంగా ఇచ్చి నెలకొల్పిన ఉక్కు కర్మాగారాన్ని నేడు అమ్మి వేయాలని చేస్తున్న కేంద్రం కుట్రను ముఖ్యమంత్రి చంద్రబాబు కాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కానిఎందుకు ప్రశ్నించడం లేదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మనోభావాల విషయంలో వీరిద్దరికీ బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శన కౌంటర్ల వద్ద జరిగిన తొక్కిసలాటలో అధికారుల వైఫల్యం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గోపి గౌడ్, తేజోవతి పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి -నాయుడుపేట: నాయుడుపేట పరిసర ప్రాంతాల్లో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఓ దొంగను అరెస్టుచేశామని కొంతమంది దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 9 బైకులను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం నాయుడుపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మాట్లాడుతూ శ్రీనివాసపురం పరిసర ప్రాంతాల్లో ఇద్దరు నిందితులు అనుమానాస్పదంగా సంచరిస్తుండడంతో వారిపై అనుమానంతో అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నది తామేనని ఒప్పుకున్నారని వారి వద్ద నుంచి తొమ్మిది బైక్‌లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వారిని నాయుడుపేట అమర గార్డెన్ కు చెందిన సమియుల్లా, అతని స్నేహితులు తమిళనాడు ప్రాంతానికి చెందిన అర్జున్ గా గుర్తించామని తెలిపారు. మరో స్నేహితుడు రమేష్ పరారీలో ఉన్నాడని అతని వద్ద కూడా ఒక బైకు ఉందని త్వరలోనే పట్టుకుని ఆ బైక్ ని కూడా రికవరీ చేస్తామని పోలీసులు పేర్కొన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి శేషాచలం అటవీ ప్రాంతంలో మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్సు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) కె. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వై విశ్వనాథ్ బృందం శనివారం తిరుపతి రేంజ్ లోని ఫారెస్ట్ బీటు పరిధిలో కూంబింగ్ చేపట్టారన్నారు. తెల్లవారు జామున ముగ్గురు వ్యక్తులు, ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించగా వారిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడ్డ ఈ ముగ్గురు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారుగా గుర్తించామన్నారు. దీనిపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి హెడ్ కానిస్టేబుల్ వి. శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

మినీ గోకులం షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు పంచాయతీకి చెందిన పద్మావతి పురంలో రూ.పది లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం వెస్ట్‌వరత్తూరు పంచాయతీలో రెండు లక్షల 30 వేల రూపాయలతో నిర్మించిన పశువుల మినీ గోకులం షెడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గ్రామీణ రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎంఈఓ రవీంద్రనాథ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నల్లయ్య, ఏపీవో భానుప్రియ, ఏపీఎం మునయ్య, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేయూత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఓ నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే సూచనతో టిడిపి నాయకులు శనివారం ఆర్థికసాయం అందిం చారు. గూడూరు 3వ వార్డు జనార్ధన్ రెడ్డి కాలనీలో మృతి చెందిన దొడ్డ వరపు రమణమ్మ కుటుంబానికి గూడూరు ఎమ్మెల్యే సూచనల మేరకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు తక్కిళ్లపాటి చంద్రమౌళి, మైనం పాటి మోహన్, పచ్చవ శ్రీధర్ నాయుడు, ముత్తునేని కాశయ్య నాయుడు అందించారు.

బాలసుబ్రహ్మణ్యంకు డాక్టరేట్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి వాస్తవ్యుడు ఎస్ బాల సుబ్రహ్మణ్యంకు 10వ తేదీన 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' వారు చెన్నైలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పి.మాన్యుల్, వైస్ ఛాన్సలర్ జస్టిస్ డాక్టర్ కె.వెంకటేశన్, తమిళనాడు రాష్ట్ర ప్రిన్సపల్ సెక్రటరీ కె సంపత్ కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథితులుగా డాక్టర్ డి తంగరాజు, డాక్టర్ కె రాజారాం, తమిళనాడు డాక్టర్ ఎన్ రామచంద్రన్ పాల్గొన్నారు.

గ్యారేజీ సందర్శన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆర్టీసీ డీపీటీవో నరసింహులు శనివారం శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో సందర్శనకు వచ్చారు. గ్యారేజీ, బస్టాండ్‌లో మౌలిక వసతులపై ఆరా తీశారు. సిబ్బంది గురించి ఆరా తీశారు. ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ప్రయాణీకులతో ఎలా మసులు కోవాలి?, సంస్థకు ఆదాయాన్ని చేకూర్చే మార్గాలను విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ చక్రవర్తి, అసిస్టెంట్ మేనేజర్ చిట్టెమ్మ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పుత్తూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పి ప్రసాద్ (64) శనివారం మృతి చెందాడు. మృతి వార్త తెలుసుకున్న వెంటనే స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం పుత్తూరు గ్రామానికి చేరుకొని ప్రసాద్ భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు పాల్గొన్నారు.

In The Court Of The Honorable Senior Civil Judge : Gudur
S.O.P NO: 221 /2024
Addepalli Chandra Sekhar Raju,
@ Chandra Sekhar,
Son of **Dasaradharama Raju,**
Aged about 44 years, Residing at Egavaripalem Village, Gummidipudi Taluk, Thiruvalluru District, Tamilnadu State - Petitioner
And
Nil - Respondents

జనరల్ నోటీసు

పై పిటిషనరు అయిన **అద్దేపల్లి చంద్రశేఖర్ రాజు** అలియాస్ **చంద్రశేఖర్** యొక్క దత్తు తల్లి దండ్రులు అయిన **కొండూరు వెంకట రామరాజు** మరియు **కొండూరు నాగమ్మ** మరణించినందున వారి పేరుతో ఉన్న ప్రామిసరీ నోటుకు సంబంధించిన నాయుడు పేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేయగా ఆ దావాలోని మొత్తము ప్రతిఫలమును పై పిటిషనరు తీసుకొనుటకు వారసత్వ సర్టిఫికేట్ ఇవ్వమని పై కోర్టులో **S.O.P.No.221 /2024** పిటిషన్ దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం **తే31-01-2025**దిన వాయిదా వేసియున్నారు. కావున **ఆరోజు ఉదయం 10.30 గంటలకు** ఎవ్వరికైన ఏలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపు కొనవలిసింది.

బోమిడి సంజీవయ్య, B.A., B.L.,
పిటిషనరు తరపు న్యాయవాది, గూడూరు.
సెల్: **9440377805**

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No. 72/2023
Mummadi Sashankar Reddy, S/o. Mummadi Bhaskar Reddy aged about 32 years, Hindu, Business, Residing at D.No. 1/304, Vinayaka Nagar, Yarra guntla Mandal, YSR Kadapa District. Aadhar No.590436413785, Cell: 7799 666977.
Verses
Bokkada Madavi, W/o. Madhan Mohan, aged about 46 years, Hindu, Business, Residing at D.No. 8/19, Railway Colony, Tirupati Urban, Chittoor District. Aadhar No. 392162471081, Cell No. 91007 47276 and 9440663995.

ప్రకటన

ఈ నెంబరు దావాను వాది ప్రతివాదిపైన ప్రామిసరి నోట్ నిమిత్తం మొత్తం రాకోరి రాజశ్రీ కోర్టు నందు దావాదాఖలు చేసినారు. అట్టిదావాలో ప్రతివాది అయిన మీరు రాజశ్రీకోర్టువారి సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వార మీకు తెలియజేయడం ఏమనగా 22.01.2025వ తేదీన రాజశ్రీ పై కోర్టు నందు వాయిదా ఉంటూ ఉన్నది కావున పైన తెలిపిన తేదీన రాజశ్రీ కోర్టు నందు ఉదయం 10:30 గం॥లకు మీరుగానీ, మీ వకీలు ద్వారాగానీ హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియచేయవలెను. లేదంటే రాజశ్రీకోర్టువారు మిమ్మల్ని ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
వాయిదా తేది: 22.01.2025
// By order of the Court //
ఇట్లు
శ్రీ బి.సి.మాదయ్య
శ్రీ టి.జావీదు
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు

ఘనంగా సంక్రాంతి వేడుకలు

ఎస్‌విఆర్ పురం అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండల పరిధిలోని ఎస్‌విఆర్ పురం పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సంక్రాంతి సంబరాలు వేడుకగా నిర్వహించారు. తెలుగు వారి సంప్రదాయక భోగి పండుగ మంటలు వేసి, భోగి పళ్ల పోసి ఆశీర్వదించారు. పిల్లలు, తల్లులు, అంగన్‌వాడీ సిబ్బంది కలిసి పొంగళ్లు పెట్టి గొబ్బిళ్లు భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, జయలక్ష్మి, సుజాత, లక్ష్మీదేవి, విజయలక్ష్మి, విమల, ప్రమీల తల్లులు దివ్య, పూజిత, అనిత, పిల్లలు పాల్గొన్నారు.

రామచంద్రపురం: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలే గొప్పవని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల పరిపాలనాధికారి ప్రొఫెసర్ లక్ష్మయ్య అన్నారు. మండలంలోని వెంకట్రామాపురంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో సెవెన్ హిల్స్ ఫార్మసీ, కోకోకోలా ప్రవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల సమయాలలోనే ప్రజలు సంస్కృతి, సంప్ర దాయాలు ఉట్టిపడేలా వ్యవహరిస్తారన్నారు. సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో శనివారం ఉదయం 10 గంటలకు రంగవల్లికలు, గొబ్బిపాటలు, ఫుడ్ కార్నివల్, మెహందీ, ఫోక్ డాన్స్, పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతులైన విద్యార్థిని విద్యార్థు లకు బహుమతులు అందించారు. చివరగా భోగి మంటలు వేసి సంక్రాంతి విశిష్టత గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు, ప్రొఫెసర్ శరవణ కుమార్, కోకో కోలా ప్రతినిధులు సుబ్బ నరసయ్య, హేమ, మహేష్, గౌరీ శంకర్, కళాశాల బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో

గూడూరు టౌన్ : గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల హాబీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు 'ముగ్గుల పోటీలు, గాలి పటాలు పోటీలు, వంటల పోటీలు నిర్వహించారు. యువతకు మన సంప్రదాయం, సంస్కృతికి సంబందించిన కార్యకలాపాలలో, క్లబ్ సభ్యులు ప్రతిభ కనబరించేందుకు అవకాశం కల్పించారు. ఇందులో 80 మంది వంటల పోటీలలో, 100 మంది ముగ్గుల పోటీలలో, 60 మంది గాలిపటాల పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విరవి ప్రసాద్ అందించారు. ఈ కార్యక్రమంలో రంగవల్లులు, గొబ్బెమ్మలు పెట్టి, భోగి మంటలు వేసి సందడిగా గాలి పటాలు ఎగరవేసి, పొంగలి పొంగించి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాబీ క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పఠాన్ సబ్జాన్, స్వర్ణ, భార్గవి, షేక్ ఖాదర్ బాషా , కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కొండా రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతరులు, విద్యార్థి, స్వచ్ఛంద సేవకులు (స్టూడెంట్ వాలంటీర్స్) పాల్గొన్నారు.

గూడూరు నారాయణ కళాశాలలో

అమ్మ ఫౌండేషన్‌కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నాయుడుపేట: బెస్ట్ రన్నర్స్ అర్గనైజెషన్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయంతో కృష్ణ ప్రసాద్ సహకారంతో నాయుడుపేట రోటరీ క్లబ్ వారు అమ్మ ఫౌండేషన్ ద్వారా సుమారు 30 మంది హెచ్ఐవి పేషెంట్లకు ఒక నెలకు సరిపడా న్యూట్రిషన్ ఫుడ్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ న్యూట్రిషన్ ఫుడ్ మా రోటరీ క్లబ్ వారు బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ సహాయంతో ప్రతి నెల ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని హెచ్ఐవి బాధితులు అందర్నీ ఓ చోట చేర్చి వారికి న్యూట్రిషన్ ఫుడ్ అందే విధంగా చేస్తున్న అమ్మ ఫౌండేషన్ నిర్వాహకురాలు కృష్ణవేణిని శాలువాతో సన్మానం చేసి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. కృష్ణవేణి మాట్లాడుతూ అమ్మా ఫౌండేషన్ కు ఎంతో సహకారం అందిస్తున్న రోటరీ క్లబ్ వారికి, బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయరాజ గోపాల్, సెక్రెటరీ రామమోహన్, చంద్రశేఖర్, మునగాల కృష్ణారావు, నాగురయ్య, హరిబాబు, లక్ష్మీనారాయణ, పాజర్ల ప్రసాద్, డాక్టర్ మహేందర్, అమ్మా ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

అంత్యక్రియలకూ అగచాట్లు..!

పొలాల వెంట మృతదేహాన్ని మోసుకెళుతున్న దృశ్యం

- శ్మశానానికి దారి కరువు
- తప్పని తిప్పలు

ప్రజాశక్తి-కేవీబీ పురం: కే శ్మశానికి దారి లేకపోవడంతో బురదమయమైన పొలాల్లోనే మృతదేహాలను మోసుకువెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలో పలుమార్లు దారి సౌకర్యం కల్పించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోతోందని మండలంలోని కొత్తూరు గ్రామ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవీబీ పురం మండలం కొత్తూరు వరికి సిద్ధం చేసిన పొలంలో మృత దేహాన్ని ఇబ్బందికరంగా ప్రమాదరక స్థితిలో తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కెవిబి పురం మండలంలోని కొత్తూరు గ్రామంలో నివాసం ఉంటున్న ప్రజలకు చివరి అంకంలోనూ ఆ గ్రామస్తులకు కష్టాలు తప్పలేదు.. సామాన్యుడికి చివరి అంకంలోనూ పాట్లు తప్పేలా లేవు అనడానికి ఈ చిత్రమే ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది. కొత్తూరు గ్రామానికి శ్మశానం వుంది. వెళ్లడానికి దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఎవరు చనిపోయినా తిప్పలు తప్పడం లేదని ఈ విషయంపై పలుమార్లు ప్రజా ప్రతినిధుల దృష్టికి, అధికారులు దృష్టికి తీసుకుని వెళుతున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆఖరి స్థితిలో కూడా తప్పని కష్టాలు ఎదుర్కొంటున్నామని అందుకు ఉదాహరణగా స్మశానానికి వెళ్లడానికి దారి లేకపోవడంతో అక్కడి చనిపోయిన వారి అంతిమయాత్ర ఇలా కష్టాల కడలిలోనే ముగించాల్సిన దుస్థితి నెలకొంటోందని వాపోతున్నారు. కొత్తూరు గ్రామానికి చెందిన రమణారెడ్డి భార్య రమణమ్మ మృతి చెందింది. ఆమె అంతిమ సంస్కారానికి సుమారు కిలోమీటరు దూరం వరి సాగుకు సిద్ధమైన బురద, పొలం గట్లుపైనే ఇలా స్థానికులు ఇబ్బంది కరంగా అంతిమ సంస్కారాన్ని ముగించాల్సిన పరిస్థితి నెలకొంది. మృతదేహాన్ని మోసుకుని ఆ నలుగురు ప్రమాదకరంగా వెళుతున్న సమయంలో పలుమార్లు కిందపడి కాళ్లు విరిగిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మృతదేహాన్ని శ్మశానానికి తీసుకెళ్లేందుకు ఒక్కో సమయంలో ఎవరూ ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆక్రమణ లో ఉన్న శ్మశానానికి దారి కల్పించాలని గ్రామస్తులు ప్రాధేయపడుతున్నారు.

మాట్లాడుతున్న టిడిపి మహిళా నేత మమత

ప్రజా పాలనను చూసి ఓర్వలేక పోతున్నారు..

మాజీ సర్పంచ్, టిడిపి మహిళా నేత మమత

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : 'ప్రజాపాలనను చూసి ఓర్వలేకనే... వైసీపీ నాయకులు.., సేవకుడిగా పని చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పై పసలేని ఆరోపణలు చేస్తున్నారు..' అంటూ మాజీ సర్పంచ్, టిడిపి మహిళా నేత మమత మండిపడ్డారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జనవరి 8వ తేదీ రాత్రి తిరుపతిలో జరిగిన దుర్ఘటన ఊహించలేదని, అయితే పార్టీలకు అతీతంగా బాధితులకు అండగా నిలవాల్సిన వైసిపి నాయకులు, పనికట్టుకొని, పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం పై బురదజల్లడం సమంజసం కాదన్నారు. బాధితులకు బాసటగా నిలవాల్సిన సమయంలో శవ రాజకీయాలు చేసి లబ్ధి పొందాలనుకోవడం వైసీపీ నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని ఆమె దుయ్యబట్టారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో సంఘటనలు జరిగాయని, అయితే అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ రోజైనా బాధితులను పరామర్శించారా..? వారికి ఓదార్పునిచ్చారా..?' అని మమత ప్రశ్నించారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిని చేసి, ఆయన దీనావస్థలో మృతి చెందడానికి కారణమైన వారు ఎవరు..?' అని నేటి సమాజం ప్రశ్నిస్తోందన్నారు. అమానవీయంగా వ్యవహరించడమే కాకుండా.., హత్య చేసి, డోర్ డెలివరీ చేసినవారి పక్షాన నిలిచి, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన వైసిపి నాయకులు ప్రజల కడగండ్లను తీరుస్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఇకనైనా వైసిపి నాయకులు తమ తీరును మార్చు కోవాలి.. జవాబుదారీగా పని చేస్తున్న ప్రభుత్వానికి సహకరించాలి..' అని ఆమె సూచించారు. వైఖరిలో మార్పు రాకపోతే.. ప్రజా కోర్టులో తీర్పు తప్పదని మమత హెచ్చరించారు.

కోడి పందేలు, జూదాలపై ప్రత్యేక నిఘా: సిఐ

ప్రజాశక్తి -సత్యవేడు: తిరుపతి ఎస్పీ ఆదేశాల మేరకు పుత్తూరు డిఎస్పి పర్యవేక్షణలో సీఐ మురళి ఆధ్వర్యంలో వరదయ్యపాలెం, సత్యవేడు, నాగలాపురం సంక్రాం తి సందర్భంగా కోడి పందేలు, పేకాట, ఇతర జూదాలు ఆడే వారిపై ప్రత్యేక నిఘా పెట్ట నున్నట్లు సత్యవేడు సిఐ మురళి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో సంతోషంతో చేసుకునే సంక్రాంతి పెద్ద పండుగ ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని, పోలీసు శాఖ ఉద్దేశమని, అలాకాకుండా జూదగాళ్లు, వ్యసనపరులు సంతోషకరమైన సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, జూదాలు ఆడి కుటుంబాలలో బాధింపవద్దని అలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులకు పిల్లలకు యువతకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ సంక్రాంతి సెలవుల్లో సరదాల కోసం ఆహ్లాదం కోసం చెరువులు నిండిన వాగులు వంకల్లో ముఖ్యంగా బావుల్లోకి ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురి కాకూడదని పలు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై నిఘా పెట్టాలని తెలిపారు. సంక్రాంతి వస్తే కోడి పందేల రాయుళ్లు ఏ స్థాయిలో రెచ్చిపోతున్నారో నియోజకవర్గంలో రికార్డులు పరిశీలిస్తే అధికారికంగా తెలుస్తుందన్నారు. ముఖ్యంగా శ్రీ సిటీ, సత్యవేడు, బుచ్చినాయుడు కండ్రిగ ,వరదయ్యపాలెం మండలాలలో ఈ కోడి పందేలు అధికంగా ఉంటోంది. నాగలాపురం, పిచ్చాటూరు మండలాలలో జూదాలు ఎక్కువగా ఉంటాయని సమాచారం. ఈసారి స్థావరాలు ఏర్పాటు చేసి జూదాలు, కోడిపందేల స్థావరాలపై పోలీసులు వారు ఏ స్థాయిలో నిఘా చేపట్టి అడ్డుకుంటారో వేచి చూడాలి.

వీధి కుక్కలను పడుతున్న సిబ్బంది

వీధి కుక్కలు పట్టివేత

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని పురపాలక సంఘంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వీధి కుక్కలను శనివారం పట్టివేశారు. 26 వ వార్డు పరిధిలో పద్మావతి నగర్ ఎక్స్ సెక్షన్., ఎంఎస్ఎం నగర్‌లో పది కుక్కలను , ధర్మరాజుల ఆలయం సమీపంలో కుక్కలు, 1వ వార్డు పరిధిలో పల్లూరులో 21 వీధి కుక్కలు పట్టి తిరుపతి బ్లూ అనిమల్ కేర్‌కి పంపించి వాటికి స్టెరిలైజేషన్ చేసి రాబిస్ టీకా వేయించి తిరిగి అదే స్థానంలో వదలాలనినిర్ణయించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అండ్ సెక్రెటరీస్ మునస్వామి, మేస్త్రీలు, వార్డు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డుకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి- సత్యవేడు : తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కొత్తమారి కుప్పంలో నూతన సిమెంట్ రోడ్డుకు టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, మాజీ ఎంపీపీ మస్తాన్‌తో శనివారం కలిసి ఆయన సిమెంట్ రోడ్డుకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పల్లె పండుగలో భాగంగా పలు పంచాయతీలో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభిస్తున్నామన్నారు. ఇందులో కొత్తమారి కుప్పంలో మెయిన్ రోడ్ నుంచి రమణమ్మ ఇంటి వరకు ఉపాధి పథకంలో మంజూరైన మూడు లక్షల 30 వేల రూపాయల వ్యయంతో సిమెంటు రోడ్డును నిర్మించామన్నారు.రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నట్టు గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి గాను ప్రతి మండలానికి రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి గాక సంపదను సృష్టించడానికి ప్రభుత్వం తగిన ప్రణాళికలను రూపొందిస్తున్నట్టు ఆయన చెప్పారు. నాణ్యత విషయంలో రాజీ లేకుండా సిమెంటు రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. అంతకు ముందు సిమెంటు రోడ్డుకు సంబంధించిన శిలాఫలకాన్ని అధికారులతో కలిసి నాయకులు పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రసిడెంట్ షణ్ముగం, శశిమోహన్ నాయుడు, మాజీ ఎంపిటిసి అమాస రెడ్డి, సురేంద్ర రెడ్డి, మండల పరిషత్ ఇంజనీర్ ఇబ్రహీం ఖాన్, పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి, ఉపాధి అధికారులు లోకమ్మ, సుమలత, మనోహర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డును ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు